E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారిగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: JANGAON,HYDERABAD    సంపుటి :01    సంచిక :183    శుక్రవారం 12 జూన్ 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 04    వెల :05/-

## తక్షణ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం మీనాక్షి నటరాజన్ పిటిషన్‌పై సుప్రీం




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** రాజ్యసభ ఎన్నికల కోసం కాంగ్రెస్ సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరణకు గురికావడంపై ఏఐసీసీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు అంగీకరించింది. ఈ పిటిషన్ పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టనుంది. అయితే ఈ పిటిషన్ పై తక్షణ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. మధ్యప్రదేశ్ లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం నుంచి బరిలోకి దిగేందుకు మీనాక్షి నటరాజన్ ఇటీవల నామినేషన్ దాఖలు చేశారు.

# కవిత పార్టీ పేరుపై బిగ్ ట్విస్ట్

## టీఆర్ఎస్ మాదేనంటూ ఈసీకి భారీగా అభ్యంతరాలు

**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ పేరు కోసం రాజకీయ పార్టీల మధ్య టైటిల్ వార్ ముదురుతోంది. టీఆర్ఎస్ పేరు వచ్చేలా తెలంగాణ రక్షణ సేన పేరుతో కల్వకుంట్ల కవిత ప్రకటించిన పార్టీ పేరుపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ న్యూస్ పేపర్లలో కవిత ఇచ్చిన యాడ్స్ పై దాదాపు 700 అభ్యంతరాలు అందినట్లు తెలుస్తోంది.

సోలాపూర్ నేత దరఖాస్తుతో కొత్త ట్విస్ట్!

కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించాడనికి ఒక రోజు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ “తెలంగాణ రాష్ట్రసామాజిక సేన” (టీఆర్ఎస్) అనే పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కవిత ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన, దాయానంద్ దరఖాస్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్రసామాజిక సేన రెండు పార్టీల సంక్షిప్త నామం ‘టీఆర్ఎస్’ ఒక్కటే కావడంతో ఈసీ వద్ద టైటిల్ వార్ మొదలైందనే చర్చ జరుగుతోంది.

కంటిన్యూ? క్లోజ్?

రాజకీయాల్లో సొంత వేదిక ఏర్పాటు చేసుకోవాలని గత కొంత కాలంగా కసరత్తు





చేసుకున్న కవితకు పార్టీ పేరు విషయంలో అడ్డంకులు తప్పడం లేదు. గత నెలలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సమయంలో కవిత తన నోటితో మన పార్టీ పేరు టీఆర్ఎస్ ప్రకటించగా ఆ వేదికపై ఏర్పాటు చేసిన స్క్రీన్లపై మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన అని ప్రదర్శించారు.

# ఏపీలో మేమే కాక్రోచ్‌లం

# జాగ్రత్త చంద్రబాబు!

- ఏపీలో కాక్రోచ్‌లు వస్తాయి
- ప్రశ్నిస్తే కేసులేనా?
- జెన్‌జీని ఆపలేరు
- దగాపడిన యువత ఆగ్రహం
- ప్రజాస్వామ్యంపై దాడి
- అరెస్టులతో భయపెట్టలేరు
- లీకుల మయమే పాలన
- డీఎస్సీపై సీబీఐ డిమాండ్
- ఆధారాలు మా వద్దే
- లోతైన విచారణ కోరాం
- లోకేష్‌పై జగన్ ఆరోపణలు
- డీఎస్సీ అభ్యర్థులకు అండ
- తప్పు చేసిన వారిపై చర్యలు



**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తుంటే.. తట్టుకోలేకపోతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు పాలనలో చాలాసార్లు పేపర్లు లీక్ అయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన సంఘటనలను జగన్ వివరించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ అసమర్థతతపై తాము ప్రశ్నిస్తుంటే.. ప్రతీ ఒక్కరిపై కేసులు పెడుతున్నారని.. అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ఇలా ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే.. కాక్రోచ్‌లు పుట్టుకొస్తాయని హెచ్చరికలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో వైసీపీనే కాక్రోచ్‌లు అంటూ జగన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

కూటమి సర్కార్ చేసిన తప్పులను తాము ప్రశ్నిస్తుంటే.. చంద్రబాబుకు నరాలు తెగిపోయే అంత బీపీ వస్తోందని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. అందుకే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి, వారిని అరెస్టులు చేసి భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

మిగతాది 2 లో..

## మిడిల్ ఈస్ట్‌లో భీకర దాడులు హార్ముజ్ జలసంధి క్లోజ్




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** మిడిల్ ఈస్ట్ లో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దాడులు మరోసారి అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ రక్షణ శాఖ మంత్రి హెచ్చరించిన కొద్దిసేపటికే ఇరాన్‌పై అమెరికా సైన్యం భీకర దాడులకు దిగింది. టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సెంట్రల్ కమాండ్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. పశ్చిమ టెహ్రాన్, ఫార్స్ ప్రావిన్స్, బందర్ అబ్బాస్, కేష్మ్ ద్వీపం, కిష్, మినాబ్, మరియు మధ్య ఇస్ఫాహన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా దాడులు చేస్తోంది.

## మమతా బెనర్జీకి మరో భారీ షాక్

**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చెందిన టీఎంసీ పార్టీకి, మాజీ సీఎం మమతా బెనర్జీ కి ఆ రాష్ట్రంలో వరుస షాకులు తగులుతున్నాయి. ఎన్నికల్లో ఎటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చింది.





## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

### .. 68.84 శాతం ఉత్తీర్ణత




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి గురువారం ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారికంగా విడుదల చేసింది. క్రమం తప్పకుండా నిర్వహించిన వార్షిక పరీక్షల్లో ఒకటి, అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే 13 నుండి మే 21 వరకు ఈ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను బోర్డు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## కేరళంలో మరోసారి నిఫా కలకలం.. ఆసుపత్రి సిబ్బంది క్వారంటైన్‌కు!




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** కేరళంలో మరోసారి నిఫా వైరస్ కలకలం సృష్టిస్తోంది. తాజాగా కోజికోడ్ జిల్లా ఫెరోక్‌కు చెందిన 43 ఏళ్ల వ్యక్తికి నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో నిఫా వైరస్ పాజిటివ్ నిర్ధారణ అయింది. కోజికోడ్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో నిర్వహించిన వైద్య పరీక్షలో ఈ విషయం వెల్లడైంది. దీంతో అతడి శాంపిల్స్ పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ కి పంపించగా ఇందుకు సంబంధించిన నివేదిక రానుంది. సదరు వ్యక్తి గిడ్డంగిని శుభ్రం చేస్తున్నప్పుడు ఈ ఇన్ఫెక్షన్ సోకి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.

కాంటాక్ట్ ట్రేసింగ్ షురూ.. ఆసుపత్రి సిబ్బంది క్వారంటైన్‌కు!

సదరు రోగి నిఫా నిర్ధారణకు ముందు చాలా మందితో సన్నిహితంగా మెలిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అతడు ఎవరెవరిని కలిశారో గుర్తించేందుకు కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

## తమిళనాడులో ఉప ఎన్నికల సందడి

### సన్నాహాలు ప్రారంభించిన ఎన్నికల సంఘం..!



# మిడిల్ ఈస్ట్‌లో భీకర దాడులు.. హోర్ముజ్ జలసంధి క్లోజ్



**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** మిడిల్ ఈస్ట్ లో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దాడులు మరోసారి అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ రక్షణ శాఖ మంత్రి హెచ్చరించిన కొద్దిసేపటికే ఇరాన్‌పై అమెరికా సైన్యం భీకర దాడులకు దిగింది. టెహ్రాన్‌ను లక్ష్యంగా చేసుకుని యూఎస్ సెంట్రల్ కమాండ్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. పశ్చిమ టెహ్రాన్, ఫార్స్ ప్రావిన్స్, బందర్ అబ్బాస్, కేష్మ్ ద్వీపం, కిష్, మినాబ్, మరియు మధ్య ఇస్ఫాహన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా దాడులు చేస్తోంది. అమెరికా దాడులకు ప్రతీగా ఇరాన్ 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్' రంగంలోకి దిగింది. తమ ఏరోస్పేస్, నౌకాదళాలు కలిసి అమెరికా దళాలపై రెండు విడతలుగా వ్యూహాత్మక దాడులు చేసినట్లు ప్రకటించింది. బహ్రెయిన్, కువైట్, జోర్డాన్ తో పాటు కీలకమైన అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇరాన్ వెల్లడించింది.

హోర్ముజ్ క్లోజ్:

ఈ నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకంగా ఉన్న హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని స్పష్టం చేసింది. ప్రాంతీయ అభద్రతా పరిస్థితుల దృష్ట్యా చమురు ట్యాంకర్లతో సహా అన్ని వాణిజ్య ఓడల రాకపోకలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ఐఆర్జిసి ప్రకటించింది. "హోర్ముజ్ జలసంధిని అశాంతికి గురిచేస్తే ఇరాన్ నలుమూలల నుండి ఈ ప్రాంతాన్ని మీకు నరకంగా మారుస్తాం అని ఐఆర్జిసి ఏరోస్పేస్ ఫోర్స్ కమాండర్ బ్రిగేడియర్ జనరల్ మాజిద్ మూసవి హెచ్చరించారు.

దాడులు ఆగవు:

ఈ దాడులపై ట్రంప్ ఓ న్యూస్ చానల్?తో మాట్లాడుతూ.. ఇరాన్ లోపల ఉన్న లక్ష్యాలపై తాము 49 టోమహాక్ క్షిపణులను ప్రయోగించామని, వాటిలో కొన్ని ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా యుద్ధ విమానాలు ఇరాన్ పర్షియన్ గల్ఫ్ సమీపంలోని రాడార్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయని, ఇరాన్ అధికారులు తమతో శాంతి ఒప్పందంపై సంతకం చేయకపోతే రేపు రాత్రి కూడా బాంబుల దాడి కొనసాగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ టాప్ అధికారులు తనకు ఫోన్ చేసి బాంబు దాడులను ఆపాలని కోరినట్లు కూడా ట్రంప్ క్లెయిమ్ చేయగా ఈ వ్యాఖ్యలను ఇరాన్ మీడియా పూర్తిగా ఖండించింది. అదంతా అబద్ధమని కొట్టిపారేసింది.కాగా ఇరుదేశాల మధ్య మరోసారి యుద్ధ మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. కాగా ఈ యుద్ధం వల్ల కొన్ని నెలలపాటు హర్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడింది. ఈ ప్రభావం నుంచి భారత్ సహా ప్రపంచ దేశాలు ఇంకా కోలుకోలేదు. ఇంతలోనే మరోసారి దాడులు పెరడగం జలమార్గం క్లోజ్ చేస్తున్నామనే ప్రకటన రావడంతో దేవుడా మళ్లీ మొదటికి వచ్చిందా అనే టాక్ వినిపిస్తోంది.

# తక్షణ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం మీనాక్షి నటరాజన్ పిటిషన్‌పై సుప్రీం

మొదటి పేజీ తరువాయి



అయితే తెలంగాణలో నమోదైన ఓ కేసుకు సంబంధిచిన విషయాన్ని మీనాక్షి తన నామినేషన్ అఫిడవిట్‌లో పేర్కొనలేదని ఆరోపిస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ విషయం తెలియగానే కాంగ్రెస్ నేతలంతా కలిసి ఆందోళకు దిగారు. ఎన్నికల కమిషన్ సాయంతో బీజేపీ ఇలాంటి కుట్రలకు పాల్పుతోందని వారంతా ఆరోపిస్తున్నారు. రిటర్నింగ్ అధికారులు ప్రభావితం అయ్యారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో నామినేషన్ తిరస్కరిస్తూ రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని ఏఐసీసీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు విచారిస్తామని తెలిపింది. మరి సర్వోన్నత న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోంది అనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది.

# కాడెద్దుగా మారిన మహిళా రైతు గుండెల్ని పిండేసే హృదయవిదారక దృశ్యం!



**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ పేద రైతు కుటుంబంపై ప్రకృతి ప్రకోపించింది. ఆ నిరుపేద కుటుంబానికి జీవనాధారమైన ఎద్దును పిడుగుపాటు రూపంలో బలితీసుకుంది. దీంతో మరో ఎద్దును కొనే ఆర్థిక స్థోమత లేక సాగును వదిలేసుకోలే ఆ కుటుంబంలోని మహిళ రైతు కాడెద్దుగా మారింది. భుజంపై నాగలి మోస్తూ భర్తతో కలిసి పొలం పనుల్లో ముందుకు సాగుతోంది. కన్నీరు పెట్టిస్తున ఈ దృశ్యం మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా బంబాలి గ్రామంలో జరిగింది. కాశీనాథ్ గైక్వాడ్, హౌసబాయి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. వానాకాలం ప్రారంభం కావడంతో వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో గత శుక్రవారం పిడుగుపాటుకు వీరి వద్ద ఉన్న ఎద్దుల్లో ఒకటి చనిపోయింది. దీంతో మరో ఎద్దును కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో హౌసబాయి తాను ఎద్దుగా మారాల్సి వచ్చింది. తన భర్త అరకను దున్నుతుంటే నాగలికి తమ వద్ద ఉన్న ఎద్దును ఒకవైపు కట్టి మరో వైపు హౌసబాయి ఉండి పొలం దున్నుతోంది.

ఎమ్మెల్యే వీడియో పోస్టుతో వైరల్:

ఈ హృదయవిదారకమైన ఘటనకు సంబంధించిన వీడియోను ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేశారు. దేశానికి అన్నం పెట్టడానికి కష్టపడే కుటుంబం జంతువు స్థానాన్ని భర్తీ చేయాల్సి రావడం పట్ల పవార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రైతుకు సహాయం అందించాలని ఆయన కోరారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించి ఆ కుటుంబానికి తక్షణ సహాయం అందేలా చూడాలన్నారు. అలాగే ఈ రైతు కుటుంబానికి రుణమాఫీ కూడా చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలో స్పందించిన ప్రభుత్వం కాశీనాథ్ కుటుంబానికి గురువారం మరో ఎద్దును కొనుగోలు చేసి అందజేసింది.



# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల.. 68.84 శాతం ఉత్తీర్ణత

మొదటి పేజీ తరువాయి




జనరల్, ఒకేషనల్ రెండు విభాగాలకు సంబంధించిన మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ఈ పరీక్షల్లో మొత్తం 68.84% ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఏడాది ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 1,31,128 మంది విద్యార్థులు హాజరు కాగా.. వారిలో రికార్డు స్థాయిలో 68.84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలను ఉపయోగించి బోర్డు అధికారిక వెబ్‌సైట్ల https://results.cgg.gov.in/ ద్వారా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటర్ బోర్డు ఈసారి విద్యార్థులకు విడిగా భౌతిక మార్కుల మెమో ప్రతులను సరఫరా చేయబోమని స్పష్టం చేసింది. బోర్డు అసలు పాస్ సర్టిఫికెట్ అందించే వరకు విద్యార్థులు ఈ డౌన్‌లోడ్ చేసుకున్న డిజిటల్ మార్క్స్ మెమోనే రికార్డుగా భద్రపరుచుకోవాలని సూచించింది. ఫలితాల యాక్సెస్‌లో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా విద్యార్థులు ఇంటర్ బోర్డు హెల్ప్‌లైన్ నంబర్ 040-24603315 ను సంప్రదించవచ్చు.

# కవిత పార్టీ పేరుపై బిగ్ ట్విస్ట్.. టీఆర్ఎస్ మాదేనంటూ ఈసీకి భారీగా అభ్యంతరాలు




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ పేరు కోసం రాజకీయ పార్టీల మధ్య టైటిల్ వార్ ముదురుతోంది. టీఆర్ఎస్ పేరు వచ్చేలా తెలంగాణ రక్షణ సేన పేరుతో కల్వకుంట్ల కవిత ప్రకటించిన పార్టీ పేరుపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ న్యూస్ పేపర్లలో కవిత ఇచ్చిన యాడ్స్ పై దాదాపు 700 అభ్యంతరాలు అందినట్లు తెలుస్తోంది.

సోలాపూర్ నేత దరఖాస్తుతో కొత్త ట్విస్ట్!

కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించాడనికి ఒక రోజు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ "తెలంగాణ రాష్ట్రసామాజిక సేన" (టీఆర్ఎస్) అనే పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కవిత ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన, దాయానంద్ దరఖాస్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్రసామాజిక సేన రెండు పార్టీల సంక్షిప్త నామం 'టీఆర్ఎస్' ఒక్కటే కావడంతో ఈసీ వద్ద టైటిల్ వార్ మొదలైందనే చర్చ జరుగుతోంది.

కంటిన్యూ క్లోజ్

రాజకీయాల్లో సొంత వేదిక ఏర్పాటు చేసుకోవాలని గత కొంత కాలంగా కసరత్తు చేసుకున్న కవితకు పార్టీ పేరు విషయంలో అడ్డంకులు తప్పడం లేదు. గత నెలలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సమయంలో కవిత తన నోటితో మన పార్టీ పేరు టీఆర్ఎస్ ప్రకటించగా ఆ వేదికపై ఏర్పాటు చేసిన స్క్రీన్లపై మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన అని ప్రదర్శించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే తెలంగాణ రక్షణ సేనగా ప్రకటించారు. దీంతో రోజుల వ్యవధిలోనే పార్టీ పేరు మారడం సంచలనంగా మారింది. ఈ క్రమంలో మరోసారి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' అనే పేరు కొనసాగబోతోందా లేదా అనేది ఉత్కంఠగా మారింది.

# కేరళంలో మరోసారి నిఫా కలకలం.. ఆసుపత్రి సిబ్బంది క్వారంటైన్‌కు!


మొదటి పేజీ తరువాయి




దీనిపై కేరళ ఆరోగ్య శాఖ మంత్రి కె.మురళీధరన్ స్పందిస్తూ.. బాధితుడు మొదట చికిత్స పొందిన ప్రైవేట్ ఆసుపత్రిలోని పలు విభాగాలను సందర్శించాడని కాబట్టి అతను చాలా మందితో పరిచయం కలిగి ఉండే అవకాశం ఉందని తెలిపారు. అయితే ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యగా, రోగితో సన్నిహితంగా మెలిగిన ఆసుపత్రి సిబ్బందిని క్వారంటైన్‌లోకి వెళ్లమని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే అతనితో కాంటాక్ట్ అయిన ఇతరులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

# "ఏపీలో మేమే కాక్రోచ్‌లం.. జాగ్రత్త చంద్రబాబు!" చంద్రబాబుకు జగన్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి



ఒకటి గుర్తుపెట్టుకోవాలని.. ఇది జెన్‌జీ కాలమని.. ఇప్పుడు జెన్ ఆల్ఫా కూడా నడుస్తోందని పేర్కొన్న వైఎస్ జగన్.. దేన్నీ ఆపలేరని గుర్తు చేశారు. మీరు ఆపాలని ప్రయత్నిస్తే.. ఇంతింతై వటుడింతై పెరుగుతుందని హెచ్చరించారు. దగాపడిన యువత కూటమి ప్రభుత్వాన్ని విడిచిపెట్టదని, తగిన గుణపాఠం తప్పకుండా చెప్తారని తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాక్రోచ్‌లు బయటికి వస్తాయి జాగ్రత్త అంటూ వార్నింగ్ ఇచ్చారు.

ఇక చంద్రబాబు పాలన మొత్తం లీకుల మయమేనని వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రస్తుతం డీఎస్సీ విషయంలోనూ అదే జరిగిందని పేర్కొన్నారు. 1995లో టెన్త్ క్లాస్ పేపర్ల లీక్.. 1996లో ఎంసెట్ ఇంజినీరింగ్ పేపర్స్ లీక్.. 1997లో ఇంటర్మీడియట్ పేపర్స్ లీక్.. 2017 టెన్త్ సైన్స్ పేపర్ లీక్.. 2019లో టెన్త్ పేపర్ లీక్.. 2025లో బీఈడీ పేపర్ లీక్.. 2025లో టెన్త్ మ్యాథ్స్ పేపర్ లీక్.. ఇప్పుడు డీఎస్సీ టీచర్ల రిక్రూట్‌మెంట్ పేపర్ లీక్ అంటూ ఎద్దేవా చేశారు. పేపర్ లీకుల్లో ఇది చంద్రబాబు రికార్డు అంటూ వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

డీఎస్సీపై తమ వద్ద ఆధారాలు ఉన్నాయని.. అందుకే దీనిపై తాము సీబీఐ దర్యాప్తు కోసం పట్టుబడుతున్నట్లు వైఎస్ జగన్ తెలిపారు. ఈ కేసులో లోతుగా విచారణ చేస్తే.. మరిన్ని విషయాలు తప్పకుండా బయటికి వస్తాయని తేల్చి చెప్పారు. ఏపీ విద్యాశాఖ మంత్రిగా స్వయానా సీఎం చంద్రబాబు కుమారుడు నారా లోకేష్ ఉన్నారు కాబట్టి.. ఈ తప్పులపై విచారణ చేయడానికి చంద్రబాబు ముందుకు రారని ఆరోపించారు. పైగా ఎదురుదాడి చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

డీఎస్సీ అభ్యర్థులు అంతా వారం రోజుల క్రితం తన వద్దకు వచ్చారని గుర్తు చేసిన వైఎస్ జగన్.. వారి తరపున న్యాయపోరాటం చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఒకవేళ అప్పటికీ న్యాయం జరగకపోతే.. వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక కమిషన్ ఏర్పాటు చేసి.. రీ వెరిఫై చేసి, అన్యాయం జరిగిన వారికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తప్పు చేసిన వారిని శిక్షిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# తమిళనాడులో ఉప ఎన్నికల సందడి సన్నాహాలు ప్రారంభించిన ఎన్నికల సంఘం..!




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** తమిళనాడులో ఉప ఎన్నికల సందడి నెలకొన్నది. ఆ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభించింది. ముఖ్యమంత్రి విజయ్ సహా పలువురు ఎమ్మెల్యేల రాజీనామాలతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇటీవలి ఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్ స్థానాల నుంచి గెలిచిన విజయ్.. నిబంధనల ప్రకారం తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానం ఖాళీ అయింది.

దీనికి తోడు టీఎంసీ ప్రభుత్వానికి విశ్వాస పరీక్షలో మద్దతిచ్చిన నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు ఎస్ జయకుమార్ (పెరందురై), మరగతం కుమరవేల్ (మధురాంతకం), పీ సత్యభామ (ధారపురం), ఇసక్కి సుబ్బయ్య (అంబసముద్రం) తమ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీలో చేరారు. దాంతో మరో నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు మొదలుపెట్టింది. జూన్ 22 నాటికి అన్ని సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది.

ఐదు నియోజకవర్గాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. పరిపాలన, లాజిస్టిక్స్ అంశాలను సమీక్షించిన తర్వాత రాబోయే వారాల్లో ఉప ఎన్నికల షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# మమతా బెనర్జీకి మరో భారీ షాక్.. రాజ్యసభ ఎంపీ ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామా!





**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చెందిన టీఎంసీ పార్టీకి, మాజీ సీఎం మమతా బెనర్జీ కి ఆ రాష్ట్రంలో వరుస షాకులు తగులుతున్నాయి. ఎన్నికల్లో ఎటమి తర్వాత తృణమూల్ కాంగ్రెస్ లో అంతర్గత సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చింది. వివిధ పరిణామాల తర్వాత పార్టీలో చెలరేగిన అసమ్మతి జ్వాలలు ఇప్పుడు పార్లమెంట్ స్థానాల వరకు విస్తరించాయి. టీఎంసీ రాజ్యసభ ఎంపీ ప్రకాష్ చిక్ బారైక్ గురువారం తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఒకే వారంలో ఇలా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీ కావడం గమనార్హం.

వరుస రాజీనామాలతో కుంచించుకుపోతున్న తృణమూల్ బలం..

ఈ వారంలోనే తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు కీలక రాజ్యసభ ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్ లు కూడా తమ పదవులకు, పార్టీకి రాజీనామా సమర్పించారు. తాజాగా ప్రకాష్ చిక్ బారైక్ సైతం వైదొలగడంతో రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల సంఖ్య కేవలం 10 కి పడిపోయింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో 58 మందికి పైగా టీఎంసీ ఎమ్మెల్యేలు పార్టీ అధిష్టానం పై తిరుగుబాటు చేసి రెబల్ గ్రూపుగా మారిన నేపథ్యంలో, ఈ ప్రభావం ఎంపీలపై కూడా తీవ్రంగా పడింది. వచ్చే వారం రోజుల్లో మరో ముగ్గురు టీఎంసీ రాజ్యసభ సభ్యులు కూడా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ వరుస పరిణామాలు ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వానికి పెద్ద సవాల్‌గా మారాయి. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో టీఎంసీ పార్టీని విలీనం చేయబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి.

# ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్‌పై కేంద్రం కీలక నిర్ణయం 30 శాతం ఎక్సైజ్ సుంకం మినహాయింపు


MINISTRY OF FINANCE
(Department of Revenue)
NOTIFICATION
New Delhi, the 10th June, 2026
No. 26/2026-Central Excise




**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** దేశంలో హరిత ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకుంది. ఎథనాల్ కలిపిన పెట్రోల్‌పై ప్రస్తుతం ఇస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపులను మరిన్ని శాతాలకు విస్తరిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై 22 శాతం, 25 శాతం, 27 శాతం 30 శాతం వరకు ఇథనాల్ మిశ్రమంతో కూడిన పెట్రోల్ వేరియంట్లకు కూడా ఈ ఎక్సైజ్ సుంకం మినహాయింపులు వర్తిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది.

కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం.. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండే ఇథనాల్ పెట్రోల్ మిశ్రమాలకు ఎక్సైజ్ సుంకం పూర్తిగా సున్నా కానుంది. ఈ రాయితీల ద్వారా మార్కెట్లో ఇథనాల్ ఆధారిత ఇంధనాల లభ్యత పెరగడమే కాకుండా, భవిష్యత్తులో వాహనదారులపై ఇంధన ధరల భారం తగ్గే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపై విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం, స్థానిక రైతులకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా కేంద్రం ఈ మినహాయింపులను పొడిగించినట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుత ధరల మార్పుపై ఎటువంటి క్లారిటీ రాలేదు కానీ భవిష్యత్తులో ధరల్లో తగ్గుదల ఉండే అవకాశం కనిపిస్తుంది.

# తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు.. ఈపీసీ టెండర్ల పర్యవేక్షణకు కొత్త కమిటీలు



**న్యూస్ డెస్క్,11 జూన్ (తెలుగు గళం):** తెలంగాణ మున్సిపల్ పరిపాలన రంగంలో పారదర్శకత, వేగవంతమైన అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్ పద్ధతిలో చేపట్టే భారీ ప్రాజెక్టుల టెండర్ల పర్యవేక్షణ కోసం కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన కీలక మున్సిపల్ కార్పొరేషన్లపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టే రూ.10 కోట్లకు పైబడిన భారీ అభివృద్ధి పనుల కోసం కొత్త పర్యవేక్షణ కమిటీలను నియమించింది.

పనుల్లో పారదర్శకత కోసమే..

రూ.10 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ ఉన్న సివిల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనుల టెండర్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించడం, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేయడం, ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూడటం ఈ కమిటీల బాధ్యత. గతంలో ఉన్న నిబంధనలను సమీక్షించిన అనంతరం, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కమిటీల నిర్మాణంలో మార్పులు చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కొత్త ఉత్తర్వులను జారీ చేసింది. తాజా నిర్ణయంతో ఎంఎంసీ, సీఎంసీ పరిధిలో సాగనున్న రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల్లో జాప్యం తగ్గుతుందని, టెండర్ల ప్రక్రియ మరింత పారదర్శకంగా మారుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## వరంగల్ అండర్‌బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**తెలుగు గళం న్యూస్ వరంగల్, జూన్ 11**

వరంగల్ నగరంలోని అండర్‌బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని ఓ పురుషుని మృతదేహం లభ్యమైనట్లు ఇంతేజార్గంజ్ పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 35 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.మృతుడి ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉండగా, నల్ల చెక్స్/గ్రిడ్స్ ఉన్న తెలుపు రంగు షర్ట్ మరియు తెలుపు గీతలతో కూడిన నీలం రంగు లోయర్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి గుర్తింపు కోసం పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నారు. ఎవరైనా మృతుడిని గుర్తించగలిగితే వెంటనే ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712685007, 8712552342 లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ ఆర్.ఎల్. మూర్తిని ఘనంగా సన్మానించిన సీపీఎం నాయకులు



**తెలుగు గళం న్యూస్, జఫర్గఢ్ జూన్ 11**

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ ఆర్.ఎల్. మూర్తి స్వగ్రామం తమ్మడపల్లి (జీ)కి వచ్చిన సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేసి సత్కరించారు.డాక్టర్ ఆర్.ఎల్. మూర్తి విద్యారంగంలో సాధించిన ఈ విజయంపై గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన వ్యక్తి డాక్టరేట్ పట్టా సాధించడం యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యుడు మరియు ఉపసర్పంచ్ ముక్కెర గంగరాజు, గ్రామ కార్యదర్శి వేల్పుల రవి, పార్టీ నాయకులు వడ్లకొండ రాజు, ఎండి షంషోద్దీన్, అన్నేపు ప్రభాకర్, అంబటి యాదగిరి, వేల్పుల నరేష్, నక్క సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ నూతన తహసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకుల శుభాకాంక్షలు



**తెలుగు గళం న్యూస్ ధర్మసాగర్, జూన్ 11**

ధర్మసాగర్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ బావు సింగ్‌ను ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొడ్డు దయాకర్ మాదిగ మాట్లాడుతూ, నూతన తహసీల్దార్ ఇస్లావత్ బావు సింగ్ రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల మన్ననలు పొందుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు చేపట్టాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పి మండల ఇంచార్జి, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, హనుమకొండ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి మంద వర్ధన్ మాదిగ, జిల్లా నాయకుడు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు సింగారపు పవన్ మాదిగ, మండల నాయకుడు కొట్టే శివ మాదిగ, తాటికాయల గ్రామ గౌరవ అధ్యక్షుడు బొల్లెపాక నగేష్ మాదిగతో పాటు బొడ్డు క్రాంతి రణదేవ్ మాదిగ, బొడ్డు రాజు మాదిగ, చింత తిలక్ మాదిగ, పోలుమారి సూరిబాబు మాదిగ, డి. కార్తీక్ మాదిగ, దార కింగ్ మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా బీఎస్పీ అధ్యక్షుడిగా జలగం ప్రవీణ్ నియామకం

**తెలుగు గళం న్యూస్ జనగామ, జూన్ 11**



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ నమ్మకంతో తనను జనగామ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల జలగం ప్రవీణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.స్టేషన్ ఘనపూర్ మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన జలగం ప్రవీణ్, జలగం కొమురమ్మ–కొమురయ్య దంపతుల కుమారుడు.ఆయన 2019 నుంచి గ్రామ స్థాయి నుంచి బహుజన వాదాన్ని బలోపేతం చేస్తూ పార్టీ కోసం కృషి చేస్తున్నారు.మండల అధ్యక్షుడిగా, నియోజకవర్గ అధ్యక్షుడిగా పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి, బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు అగ్రవర్గాల పేద ప్రజలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చిన ఆయన, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజల ఓట్లను పొందుతున్నప్పటికీ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగడం లేదని విమర్శించారు.సామాజిక సమానత్వం, న్యాయం బీఎస్పీ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్న ఆయన, మహనీయుల ఆశయాల సాధన కోసం జనగామ జిల్లాలో బహుజన వాదాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి, అలాగే తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గిరిజన బిడ్డకు చేయూత: సివిల్స్ అభ్యర్థికి ల్యాప్‌టాప్ అందజేత

చదువు సమాజంలో గౌరవం ఇస్తుంది’

**మాజీ ఖాదీ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**పర్వతగిరి, జూన్ 11 (తెలుగు గళం):**

పర్వతగిరి మండలం గోరు గుట్ట తండాకు చెందిన బానోత్ చిరంజీవి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న సందర్భంగా రాష్ట్ర ఖాదీ, చిన్న పరిశ్రమల శాఖ పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ల్యాప్‌టాప్ అందజేశారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ, చదువు జీవన విధానాన్ని మారుస్తుందని, చదువు కుటుంబానికి గౌరవం ఇస్తుందని, చదివే సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని అన్నారు. గిరిజన బిడ్డలు జీవన ప్రమాణాలు మార్చుకోవడానికి, సమాజంతో పోటీపడి జీవించడానికి, ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి చదువు చాలా ముఖ్యమని తెలిపారు.ప్రతి పేదవారు, గిరిజనులు, అణగారిన వర్గాల ప్రజలు గౌరవంగా సమాజంలో జీవించడానికి వారి పిల్లలను చదివించాలని కోరారు. చదువు పిల్లల భవిష్యత్తును మారుస్తుందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక భారమే కారణమైతే ఆ భారంలో తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, వరంగల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కెర సారయ్య, కరిమెళ్ల సంపత్ రావు, భాషబోయిన సంపత్ యాదవ్, ప్రభాకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జనగామ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**తెలుగు గళం న్యూస్ వరంగల్, జూన్ 11**

హైదరాబాద్ రోడ్డులోని మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీజీ (ఆపరేషన్స్)అనిల్ కుమార్, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సున్‌ప్రీత్ సింగ్, డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు, మైనర్ల డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే పరిణామాలు, అలాగే హెల్మెట్ మరియు సీటు బెల్ట్ తప్పనిసరి వినియోగంపై వివరించారు.కార్యక్రమంలో భాగంగా ప్రమాదాల్లో దెబ్బతిన్న కారు, ఆటోరిక్షా, మోటార్‌సైకిల్‌లను ప్రత్యేక అవగాహన స్టాళ్లలో ప్రదర్శించి రోడ్డు ప్రమాదాల తీవ్రతను ప్రజలకు తెలియజేశారు. అదనంగా స్పీడ్ గన్‌తో పాటు ట్రాఫిక్ అమలు పరికరాలను ప్రదర్శించి, ట్రాఫిక్ నిబంధనల అమలు విధానం మరియు సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రోడ్డు ప్రమాదాల తగ్గింపు, సురక్షిత రహదారుల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వెంకటాద్రిపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ‘బడిబాట’ కార్యక్రమం

**తెలుగు గళం న్యూస్, చిలుపూర్, జూన్ 11**

చిలుపూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, ప్రతి బాలబాలికను పాఠశాలలో చేర్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మాట్లాడుతూ పాఠశాల వయస్సు గల పిల్లలందరినీ ప్రభుత్వ




పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చదువుతో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి నెల నిర్వహించే పాఠశాల తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలకు హాజరై తమ పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటయ్య, మంజుల, కాత్యాయని, స్వరూప, రేఖతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓయూ పేపర్ కరెక్షన్‌లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి-ఎస్ఎఫ్ఐ




**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, జూన్ 11**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన ఎల్ఎల్‌బీ సెమిస్టర్ పరీక్షల పేపర్ మూల్యాంకనంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. అశోక్ రెడ్డి మాట్లాడారు.ఎల్ఎల్‌బీ సెమిస్టర్ పరీక్షల్లో సుమారు 1,500 మంది విద్యార్థులను ఫెయిల్ చేయగా, గతంలో ఏ–గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులు కూడా ఈసారి ఫెయిల్ కావడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. దీంతో రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల్లో రూ.700 ఫీజు చెల్లించిన సుమారు 1,000 మంది ఉత్తీర్ణులు కావడం, వారిలో ఎనిమిది మందికి ఫస్ట్ గ్రేడ్ మార్కులు రావడం పేపర్ కరెక్షన్ ప్రక్రియపై అనేక సందేహాలకు తావిస్తోందని పేర్కొన్నారు.రీవాల్యుయేషన్ ఫీజుల ద్వారా ఆదాయం పొందేందుకు కావాలనే విద్యార్థులను ఫెయిల్ చేస్తున్నారనే ఆరోపణలు విద్యార్థుల నుంచి వస్తున్నాయని తెలిపారు.పరీక్షలు నిర్వహించిన 40 రోజుల్లోగా ఫలితాలు విడుదల చేయాల్సి ఉండగా, ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహించి ఏప్రిల్‌లో ఫలితాలు ప్రకటించడం కూడా అనుమానాలకు దారి తీస్తోందని అన్నారు.మరోవైపు, మార్చి మొదటి వారంలో నిర్వహించిన జర్నలిజం సెమిస్టర్ పరీక్షల ఫలితాలు ఇప్పటివరకు విడుదల కాకపోవడంపై కూడా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డిమాండ్లను పట్టించుకోకపోతే ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లెనిన్, గర్ల్స్ కన్వీనర్ రమ్య, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్, సహాయ కార్యదర్శులు సహన, రజనీకాంత్, ప్రవీణ్, ఆంజనేయులు, భరత్, కైలాష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వి బి- జి రామ్ జి పథకం రద్దుచేసి ఎం జి నరేగాను పునరుద్ధరించాలి.

**కేంద్ర ప్రభుత్వ పైరాష్ట్ర ముఖ్యమంత్రి ఒత్తిడి తేవాలి**

**200 రోజులు పనులు కలిగించాలి.**

**రోజు కూలీ రూ.700 ఇవ్వాలి**

**బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**



**తెలుగు గళం న్యూస్, పర్వతగిరి / జూన్ 11 :**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కూలీల ప్రయోజనాలను దెబ్బతీసే విబి–జీ రామ్ జి ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు వ్యతిరేకిస్తున్న ఈ నూతన పథకాన్ని జూలై 1 నుండి అమలు జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రదించకుండా నూతన ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించవద్దని, ప్రస్తుతము జరుగుతున్న పనులన్ని పూర్తయ్యే వరకు 100% నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేసిన డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం పరిగణన లోకి తీసుకోవాలన్నారు. ఈ పథకం అమలైతే రాష్ట్రం 40 శాతం కేంద్రం 60 శాతం నిధులు భరించాల్సి ఉంటుందని రాష్ట్రాలపై పెను భారం పెరిగి రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండగా తయారై పథకం అటకెక్కి కూలీల నోట్లో మట్టి పడుతుందన్నారు. కేంద్రం తెచ్చిన కొత్త పథకాన్ని రద్దుచేసి యంజీ నరేగాను పునరుద్ధరించి అమలు జరపాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంపై వెంటనే ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలు గ్రామీణ పేదలు చైతన్యంతో సంఘటితమై ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం, సంవత్సరంలో 200 రోజులు పని ,రోజుకు రూ. 700 కూలి, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ. 6000 పెన్షన్ తదితర డిమాండ్స్ సాధనకై వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమితి పిలుపుననుసరించి జూన్ 23 న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రదర్శనలు, ధర్నాలలో గ్రామీణ శ్రమజీవులు పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక ప్రజావ్యతిరేక పాలకులపై సమర శంఖం పూరించాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.

## పెంచలకోనలో ‘యోగాంధ్ర’

**పుణ్యక్షేత్రంలో యోగా భాగ్యం.. పెంచలకోనలో మురిసిపోయిన భక్తులు**



**నెల్లూరు జిల్లా రాపూరు (తెలుగు గళం):–** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాపూరు మండలం పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో “యోగాంధ్ర” కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 7.6.2026 నుండి 21.6.2026 వరకు తలపెట్టిన ఈ యోగాంధ్ర ఉత్సవాల్లో భాగంగా, గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక యోగా శిక్షణ, సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉదయం దేవస్థానం సిబ్బంది, అర్చకులు, అలాగే స్వామి వారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో ఈ యోగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆహ్లాదకరమైన పెంచలకోన అడవుల మధ్య, ప్రకృతి ఒడిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో యోగా నిపుణుల పర్యవేక్షణలో ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానంతో పాటు పలు రకాల యోగాసనాలను సిబ్బంది, భక్తులు అత్యంత శ్రద్ధతో వేశారు.ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మాట్లాడుతూ... మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని పేర్కొన్నారు. ప్రతి రోజూ విధుల్లో బిజీగా ఉండే ఆలయ సిబ్బందికి ఈ కార్యక్రమం ఎంతో పునరుత్తేజాన్ని ఇస్తుందని, అలాగే భక్తులలో కూడా ఆధ్యాత్మికతతో పాటు ఆరోగ్య స్పృహను పెంపొందించడమే ఈ “యోగాంధ్ర” ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఆలయ దర్శనానికి వచ్చిన తరుణంలో ఇలాంటి పవిత్ర క్షేత్రంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం తమ అదృష్టమని, ఇది తమకు ఎంతో మానసిక ప్రశాంతతను ఇచ్చిందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 21వ తేదీ (అంతర్జాతీయ యోగా దినోత్సవం) వరకు ప్రతిరోజూ ఉదయం ఈ యోగా సాధన కార్యక్రమాలు పెంచలకోన క్షేత్రంలో నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.

తెలుగు గళం

శుక్రవారం, 12 జూన్ 2026



# గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం-రమావత్ అంజయ నాయక్



తెలుగు గళం న్యూస్ జనగామ, జూన్ 11

తెలంగాణ గిరిజన సమాఖ్య జనగామ జిల్లా 3వ మహాసభ గురువారం జనగామలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో జిల్లా అధ్యక్షులు మాలోత్ సీతారాం నాయక్, భూక్య సంతోష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్ సభను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. గిరిజన హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ, గిరిజనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులను సృష్టిస్తూ, అక్కడి అటవీ మరియు ఖనిజ సంపదను అభివృద్ధి పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తోందని ఆరోపించారు. 'ఆపరేషన్ కాగర్' పేరుతో అమాయక ఆదివాసీలపై దమనకాండ కొనసాగుతోందని విమర్శించారు. అడవుల్లో జీవించే గిరిజనులకు ప్రకృతి సంపదపై ఉన్న హక్కులను హరించే చర్యలు సిగ్గుచేటని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ట్రైకర్ రుణాల రూ.216 కోట్లు విడుదల చేయాలని కోరారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మహాసభలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజా రెడ్డి మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆది సాయన్న మాట్లాడుతూ గిరిజన సమాఖ్య చేపట్టే పోరాటాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జువారి రమేష్ వార్షిక నివేదికను సమర్పించి, గత కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ విజయ, భూక్య మీనా, ధర్మ



నాయక్, భూక్య దులి, నిల సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

---

# మార్నేని లక్ష్మణ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

## త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



తెలుగు గళం న్యూస్ ఐనవోలు/జూన్ 11

హనుమకొండ జిల్లా:ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ మార్నేని లక్ష్మి-లక్ష్మణ్ రావు ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హంటర్ రోడ్‌లోని వారి నివాసంలో లక్ష్మణ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. మనోధైర్యంతో ఉండాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పోలేపల్లి బుచ్చిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, ఐనవోలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కాంగ్రెస్ నాయకుడు చిలుక రవి తదితరులు పాల్గొన్నారు.

---

# బొల్లపెల్లి వెంకట నారాయణ దశదిన కర్మకు హాజరైన మాజీ టెస్కాబ్ చైర్మన్

## ఐనవోలులో నివాళులర్పించిన మార్నేని రవీందర్ రావు



తెలుగు గళం న్యూస్ ఐనవోలు/జూన్ 11

హనుమకొండ జిల్లా:ఐనవోలు మండల కేంద్రంలో బొల్లపెల్లి సురేష్, రాజేష్ తండ్రి బొల్లపెల్లి వెంకట నారాయణ దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వెంకట నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, గ్రామ ఉప సర్పంచ్ బరిగెల భాస్కర్, వాకిటి చందర్ రెడ్డి, కొత్తూరి సునీల్, సంపత్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, రాజు సతీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

---

# రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్

## పంట బీమాతో రూ.38 వేల పరిహారం

## ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతే 15 రోజుల్లోనే క్లెయిమ్ - పీఎం ఫసల్ బీమా యోజన



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/జూన్ 11

వరంగల్ జిల్లా:కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా కేవలం రూ.76 ప్రీమియం చెల్లిస్తే రూ.38 వేల వరకు పంట బీమా కవరేజీ లభిస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే 15 రోజుల్లోనే క్లెయిమ్ చెల్లిస్తారని వెల్లడించారు. ఫసల్ బీమా యోజన అంటే ఏంటి?

2016లో మోదీ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ద్వారా వర్షాలు, వరదలు, భూకంపాలు, కరువు, తెగుళ్లు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు కేంద్రం ఆర్థిక సాయం అందిస్తుంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందారు. అతి తక్కువ ప్రీమియం రైతులు అతి తక్కువ ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ఖరీఫ్ సీజన్‌లో 2 శాతం, రబీ సీజన్‌లో 1.5 శాతం, వాణిజ్య పంటలకు 5 శాతం మాత్రమే ప్రీమియం చెల్లించాలి. మిగతా ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భరిస్తాయి.

బీమా ఎప్పుడు వర్తిస్తుంది?

వరదలు, తుఫాన్లు, కరువు, తెగుళ్లు, అకాల వర్షాలు, సహజ విపత్తుల వల్ల జరిగే నష్టాలకు ఈ బీమా వర్తిస్తుంది. అంతేకాకుండా పంట కోసిన తర్వాత పొలంలో ఆరబెట్టినప్పుడు 14 రోజుల వరకు జరిగే నష్టాలకు కూడా వర్తిస్తుంది. నష్టాన్ని అంచనా వేసిన తర్వాత కేవలం 15 రోజుల్లోనే క్లెయిమ్ చెల్లిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అమలు ప్రస్తుతం ఏపీ, తెలంగాణలో కూడా ఈ పథకం అమల్లో ఉంది. రైతులు స్వచ్ఛందంగా ఈ స్కీమ్‌లో చేరవచ్చు. పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏడాది రూ.6 వేల ఆర్థిక సాయంతో పాటు బీమా, సబ్సిడీ పథకాలను కూడా కేంద్రం అమలు చేస్తోంది. అయితే చాలామంది రైతులకు ఈ పథకాలపై అవగాహన లేదని అధికారులు పేర్కొంటున్నారు.

రైతులు ఈ పథకంలో చేరి లబ్ధి పొందాలని, పంట నష్టపోయినప్పుడు పరిహారం పొంది నష్టాన్ని తగ్గించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నాయి

---

# మద్యం మత్తులో ప్రాణం బలిగొన్న కేసులో నిందితుడు అరెస్ట్




తెలుగు గళం న్యూస్ వరంగల్, జూన్ 11

మద్యం మత్తులో వాహనం నడుపుతూ ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొన్న కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల వరంగల్ నగరంలోని లేబర్ కాలనీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తిని ఢీకొట్టి పరారైన నిందితుడు శివనగర్‌కు చెందిన పసుపునూతి ఓం ప్రకాష్‌ను అజాం జాహి మిల్స్ కాలనీ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో నిందితుడు తీవ్ర మద్యం మత్తులో ఉన్నట్లు వైద్య పరీక్షల నివేదికలో నిర్ధారణ కావడంతో, అతనిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే పదేళ్ల వరకు కారాగార శిక్ష విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, రహదారి భద్రత కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

---

# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణమే సురక్షితం: నెల్లూరు ఆర్ఎం షమీమ్

## రాపూరు డిపోను ఆకస్మికంగా తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్

## ప్రయాణికులతో సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలని సూచన



నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం):– పొదుపు, భద్రతలతో కూడిన ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడమే ప్రజలందరికీ అత్యంత సురక్షితమని నెల్లూరు రీజినల్ మేనేజర్ షమీమ్ పేర్కొన్నారు. గురువారం ఆమె రాపూరు ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిపోలోని పలు విభాగాలను పరిశీలించిన ఆమె, గ్యారేజీలో జరుగుతున్న బస్సుల రిపేర్లు, నిర్వహణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. వాహనాల ఫిట్‌నెస్ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆమె డిపో సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఎం షమీమ్ మాట్లాడుతూ... ఆర్టీసీ ఆదరణను మరింత పెంచేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులతో కండక్టర్లు, డ్రైవర్లు అత్యంత స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని స్పష్టం చేశారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిబ్బందిపైనే ఉందన్నారు. సంస్థ లాభాల బాటలో పయనించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే మన ప్రథమ కర్తవ్యమని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిపో మేనేజర్ అనిల్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

# మహిళా పోలీసులు మా ఆడపడుచులే.

## ..పాతబస్తీ సిఐ గుణరామ్



విజయవాడ,జూన్ 11(తెలుగు గళం): మహిళా పోలీసులు మా ఆడపడుచులే అని విజయవాడ వన్ టౌన్ సీఐ గుణ రామ్ అన్నారు. , పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ రమ్యకు పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆశయాలకు అనుగుణంగా ఆత్మీయ శ్రీమంతం నిర్వహించారు. వవన్ టౌన్ సిఐ గుణారం దంపతులు, ఇతర పోలీస్ సిబ్బంది పుట్టింటి తరహాలో సీమంత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది, హాజరై కానిస్టేబుల్ రమ్యకు ఆశీస్సులు అందజేశారు. ఆఫీసర్ కు కానిస్టేబుల్ కు మధ్యన ఆత్మీయత ఉంటేనే విధులు ధైర్యంగా నిర్వహించగలరని ఒక భరోసా ఇచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గుణ రామును ఉన్నతాధికారులు అభినందించారు.

---

# మండపేటలో వైసీపీ బైక్ ర్యాలీ....

## పార్టీ శ్రేణులంతా తరలిరావాలి....



మండపేట (తెలుగు గళం )జూన్ 11 : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా మండపేటలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వైసీపీ మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తెలిపారు. గురువారం విజయలక్ష్మి నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు వైసీపీ కార్యాలయం నుంచి నిరసన కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులంతా హాజరై కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

---

# వైసీపీ నేత తురకా కిషోర్‌పై కేసు నమోదు





మాచర్ల , తెలుగు గళం: 11జూన్ : వైసీపీ నేత తురకా కిషోర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. నకిలీ ఇళ్ల పట్టాతో మోసం చేసిన ఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు మాచర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. 4.50 లక్షలు తీసుకుని నకిలీ పట్టా ఇచ్చారని ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి కి విజయాబాయి, శ్రీను నాయక్ పిర్యాదు చేసిన నేపథ్యం లో విచారించి చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బంది, పోలీసులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశించారు. విచారణలో మోసం చేసినట్లు తేలడంతో తురకా కిషోర్, చల్లా శివ మీద కేసు నమోదు చేశారు.

---

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## : ఎస్సై తిరుమలరావు

## మద్దిలమడుగు సెంటర్‌లో ప్రైవేటు వాహనాల తనిఖీ




నెల్లూరు జిల్లా రాపూరు(తెలుగు గళం):– ఆర్టీసీ పరిరక్షణలో భాగంగా రాపూరు మద్దిలమడుగు సెంటర్ వద్ద గురువారం సాయంత్రం ఎస్సై తిరుమల రావు ప్రైవేటు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఆర్టీసీ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో, నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుమల రావు మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతను విస్మరించి, అధిక రద్దీతో వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం వాహనాల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఏడీసీ సుందరయ్య, కండక్టర్లు జీవీ రమణారెడ్డి, ఎమ్ఎమ్ఎస్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.